క్లుప్తంగా

చికెన్ షాపుల నిర్వాహకులకు నోటీసులు



నోటీసు అందిస్తున్న ఎంపీడీవో రమేష్ నాయుడు, ఈవోపీఆర్‌డీ మహేష్

సబ్బవరం : చికెన్ షాపుల్లోని వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రమేష్ నాయుడు హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న చికెన్, మటన్, చేపల దుకాణాలను సిబ్బందితో కలిసి సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలు నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించని యజమానులకు నోటీసులు జారీ చేశారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండడంతో కోళ్ల వ్యర్థాల నిర్వహణలో సరైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చికెన్, చేపల వ్యర్థాలను గ్రామాలకు దూరంగా తీసుకెళ్లి నిప్పు పెట్టాలని సూచించారు. ఆయనతోపాటు ఈవోపీఆర్‌డీ మహేష్, పంచాయతీ కార్యదర్శి మూర్తిబాబు ఉన్నారు.

సేవాభావంతోనే ప్రజల్లో గుర్తింపు



సుజాతనగర్‌లో రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

పెందుర్తి : పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవలో ముందడుగు వేస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా పెందుర్తి ప్రాంతంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జీవీఎంసీ 94వ వార్డు వేపగుంటలో, పెందుర్తి మండలం ఎస్‌ఆర్ పురం, సరిపల్లిలో మొక్కలు ఆయన నాటారు. పురుషోత్తపురం, సుజాతనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

• పరవాడ : జనసేన పార్టీ రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామగోవిందరావు ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు గౌతుల చ్చన్ననగర్ కూడలిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేషబాబు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు.

యూపీఎస్‌కు సవరణలతో మరింత మేలు



మాట్లాడుతున్న సంపత్‌కుమార్, తదితరులు

తాటిచెట్లపాలెం: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యూపీఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం)ను తాము స్వాగతిస్తున్నామని, అయితే ఇందులో కొన్ని సవరణలు చేస్తే రైల్వే కార్మికులకు మరింత మేలు చేకూరుతుందని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్ కుమార్ అన్నారు. దొండపర్తిలోని డీఆర్‌ఎం కార్యాలయం వెనుక వైపు గల యూనియన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్‌ఎఫ్‌ఐఆర్), ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ 20 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నాయని, ఆ పోరాటాల ఫలితమే యూపీఎస్ అని తెలిపారు. అయితే ఇందులో కూడా కొన్ని సవరణలు చేయాలని కోరారు. సమావేశంలో టి.నరసింగరావు, టి.వి.మాహేశ్వరరావు, ఎ.వెంకటరావు, ఎన్ఎస్ఎల్ కోటేశ్వర్రావు, కె.నాగేశ్వర్రావు, ఎంవీ అప్పారావు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కృషి

మర్రిపాలెం : కంచరపాలెం పరిధిలో ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ట్రాఫిక్ సీఐ దాశరథి అన్నారు. సోమవారం ఆయన ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా హార్బర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నుంచి కంచరపాలెం ట్రాఫిక్ స్టేషన్‌కు దాశరథి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ ప్రసాద్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు.

మరుపురాని మహానేత వైఎస్సార్



పెందుర్తి కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అదీప్‌రాజ్, నాయకులు



పరవాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



వేపగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆదిరెడ్డి మురళి, నాయకులు



సుజాతనగర్‌లో నివాళులర్పిస్తున్న అదీప్‌రాజ్, మెంటి మహేష్, నాయకులు

• వాడవాడలా ఘనంగా నివాళి

పెందుర్తి : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పెందుర్తి నియోజకవర్గంలోని ప్రజలు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు, పాలనను స్మరించుకున్నారు. వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పెందుర్తి కూడలి, రాంపురం, సుజాతనగర్ కూడళ్ల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి పాలన ఓ స్వర్ణయుగమని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని కొనియాడారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేసి ప్రజలకు గత ఐదేళ్లలో దేశానికే ఆదర్శంగా నిలిచే సంక్షేమ పాలన అందించారన్నారు. దురదృష్టవశాత్తు గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. పార్టీ నేతలు మధుపాడ అంజి, ఉప్పిలి కనకరాజు, దాడి ఉమామహేష్, మెంటి మహేష్, గొరపల్లి శ్రీను, ఉగ్గిన గోవింద్, కొయిలాడ శ్రీను, కోన శ్రీనివాసరావు, సన్నీ, గొరపల్లి సాంబ, దొగ్గ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



నరవలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న గండ్రెడ్డి మహాలక్ష్మినాయుడు, చొప్పా నాగరాజు, దాడి నూకరాజు, నాయకులు



రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తదితరులు

• వేపగుంట నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, ఫిల్మ్ సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు ఆదిరెడ్డి మురళి తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి చెల్లాయ్యమ్మ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.గోవిందపట్నాయక్, నాయకులు దాసరి సత్తిబాబు, హరిప్రసాద్, సంతోష్, కొటాన రామకృష్ణ, చినబాబు, సోంబాబు, సూర్యనారాయణ, గౌరీనాయుడు, ముత్తా అప్పలరాజు, నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• జీవీఎంసీ 88వ వార్డు నరవలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ వార్డు ఇన్‌చార్జి గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, మాజీ అధ్యక్షుడు దాడి నూకరాజు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు ఘనంగా నివాళులర్పించారు. పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వాడపల్లి రామచంద్రరాజు, సర్వసిద్ధి బోరయ్య, నారపిన్ని అప్పలరాజు, సర్వసిద్ధి తాతారావు, పల్ల చిన్న, మడక నరసింగరావు, సనివాడ రాము, లాలం శ్రీను, చట్టి అప్పలనాయుడు, చట్టి అప్పలరాజు, వి.టి.ఆర్, చట్టి కనకరాజు పాల్గొన్నారు.

• జుత్తాడ సర్పంచ్ బొడ్డు చంద్రవతి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొడ్డు సూర్యప్రకాష్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మువ్వల శ్రీను, యమరణి శ్రీను, అప్పికొండ శ్రీను, బీమవరపు కుమార్, అప్పికొండ ఎర్రినాయుడు, సారిపల్లి గణేష్, కోశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడవివరంలో వైఎస్సార్‌కి ఘన నివాళి

సింహాచలం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని సోమవారం అడవివరంలోని మార్కెట్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు తదితరులు రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. అనంతరం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పొంగలి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అడవివరం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, 98వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, నాయకులు పీతల అప్పలరాజు, నడింపల్లి రామరాజు, లంక సత్తిబాబు, బోర కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి, బొట్టా శ్రీను, ఆకుల నాగరాజు, కొలుసు ఈశ్వరరావు, తెడ్లపు మహేష్, దమ్ము ఎర్రాజీరావు, లండ రమణ, మజ్జి ధర్మ, ఎస్.అప్పారావు, మొయ్యి రమణ, మజ్జి భీమ, కె.జగదీష్, శిడగం తాతబాబు, కరోతు అప్పలరాజు, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కర్రి బాబు, నాయుకులు గండి రవికుమార్, కోటాన రాము, బోకం రామునాయుడు, పాలిశెట్టి సురేష్ రాజ్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, దెడ్డం పద్మావతి, వడ్డాది అప్పలరాజు, బైలపూడి దేముడు, యడ్ల నాయుడు, రాము, గొంప దేముడు, సబ్బవరపు నాగభూషణం, సబ్బవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.



అడవివరంలో పొంగళి ప్రసాదం అందజేస్తున్న కొలుసు ఈశ్వరరావు, నాయకులు

సంక్షేమ సారథి వైఎస్సార్‌కు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం

పరవాడ : మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి అన్నారు. పరవాడ సంతబయలులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఆమెతోపాటు పైల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు పైల సన్యాసిరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తండ్రి ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన అందించారన్నారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, పార్టీ మండల అధ్యక్షుడు కోన రామారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బురదరాజు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, నాయకులు కె.సీతారామయ్య, గొర్లి గోపి, గొర్లి ఎరుకునాయుడు, బొంది అచ్చిబాబు, పైల అప్పలనాయుడు, మడక సూరిబాబు, యలమర్తి బుజ్జి, కె.ఉమామహేశ్వరి, కావలి వాసు పాల్గొన్నారు.



గౌతు లచ్చన్ననగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

• ఈ.బోనంగి దరి గౌతులచ్చన్ననగర్ కూడలిలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ నాయకుల కబ్జాలను అడ్డుకోండి

• చినముషిడివాడలో కార్పొరేటర్ భూ ఆక్రమణపై చర్యలు తీసుకోండి
• పెందుర్తి తహసీల్దార్‌కు సీపీఐ నేతల వినతి

పెందుర్తి : పెందుర్తి రెవెన్యూ మండల పరిధిలో అధికార టీడీపీ నాయకుల భూ కబ్జాలను అధికారులు అడ్డుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుపిల్ల పైడిరాజు డిమాండ్ చేశారు. చినముషిడివాడలోని సర్వే నంబర్ 113లో టీడీపీ కార్పొరేటర్ శానాపతి వసంత భర్త శంకర్రావు చేస్తున్న భూ కబ్జాను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. టీడీపీ నాయకుల భూ కబ్జాలపై పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న భూ కబ్జాపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి, రెవెన్యూ కార్యదర్శికి నేరుగా వివరాలతో సమాచారం అందించామన్నారు. దీనిపై చర్యలకు వారు సానుకూలంగా స్పందించినా జిల్లా, స్థానిక రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే సర్వే నంబర్ 185లోని బర్మన్‌నగర్‌లో ఏళ్ల తరబడి నివసిస్తున్న వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుడు వై.రాంబాబు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని కార్పొరేటర్ శానాపతి వసంత, భర్త శంకర్రావు పేదలపై ప్రతాపం చూపుతున్నారని ఆరోపించారు. ఏళ్ల తరబడి నివసిస్తూ, అన్ని పత్రాలు ఉన్న వారిపై అధికారులను ఉసిగొల్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేటర్, ఆమె భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తహసీల్దార్ కోరాడ వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆందోళనలో సీపీఐ నాయకులు అసిరినాయుడు, అన్నపూర్ణ, రాము, రమణ, అరుణ, రజని, అనురాధ, పరుశురాం పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

దేశ ప్రగతిలో సాహిత్యం కీలకం

సీతంపేట: దేశాభివృద్ధి, ప్రగతికి భాష, సాహిత్యం ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ భాషావేత్త డాక్టర్ సుసర్ల శారదాపూర్ణ అన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో విస్తృత పరిశోధనలు చేసి, రెండు భాషల్లో పీహెచ్‌డీ సాధించి వీటిపై దేశ విదేశాల్లో అవగాహన కల్పిస్తున్న శారదా పూర్ణను బరంపురం విశ్వవిద్యాలయం డి లిట్ పురస్కారంతో ఇటీవల గౌరవించింది. ఈ సందర్భంగా విశాఖ సాహితి ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో అభినందన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా పూర్ణ మాట్లాడుతూ పీహెచ్‌డీ వరకు విద్యాభ్యాసం విశాఖలోనే కొనసాగిందని, కులపతి మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యులు శిష్యరికం మరింత ఉజ్వలంగా సాగిందన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో పదకవితా పితామహులు తాళ్లపాక అన్నమాచార్య రచనలపై పరిశోధన చేయడంతోపాటు వాటిని మానవాళికి ఉపయోగపడేలా ప్రచారం చేశానని తెలిపారు. విశాఖ సాహితి ఉపాధ్యక్షురాలు కందాళ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ శారదాపూర్ణ తెలుగు, సంస్కృత భాషల్లో పీహెచ్‌డీ చేసి బంగారు పతకాలు పొందడం విశేషమన్నారు. విశాఖ సాహితి కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల మాట్లాడుతూ సాహిత్యంలో అత్యున్నత పురస్కారం డి లిట్ సాధించి శారదాపూర్ణ అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. సుసర్ల రామగోపాల్ పాల్గొన్నారు.

ఆత్మకూరి శంకరరావు సేవలు అభినందనీయం

సింహాచలం : శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకరరావు సేవలు అభినందనీయమని పలు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు కొనియాడారు. శంకరరావు 93వ జయంతిని సోమవారం నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శంకరరావు చిత్రపటానికి ఫౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కృష్ణకుమార్ మాట్లాడుతూ తన తండ్రి శంకరరావు దార్శనికతను గుర్తు చేసుకున్నారు. శంకర్ ఫౌండేషన్ ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 4,52,240 కంటి శస్త్ర చికిత్సలు చేసిందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. వైద్యులు డాక్టర్ రవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ నస్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సువర్ణ తదితరులు ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. కార్యక్రమంలో సౌత్ఆసియా ఎల్‌పీజీ కంపెనీ ఎండీ, సీఈవో నవీన్ మఖేజ, ఎల్‌అండ్‌టీ జనరల్ మేనేజర్ అతుల్‌కుమార్ శ్రీవాస్తవ, గెయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్ఎస్.రావు, నెక్కంటి సీఫుడ్స్ ఎండీ ఎస్.వెంకటరావు, సైంటిస్ట్ డాక్టర్ రొక్కం రామ్ మనోహర్, ఆస్పత్రి డీజీఎంలు రమేష్‌కుమార్, బంగార్రాజు, వేణుగోపాల్, ఏజీఎం కనకరాజు పాల్గొన్నారు.



శంకరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కృష్ణకుమార్, తదితరులు

నగరంలో 80 పునరావాస కేంద్రాలు



మధురవాడ కొండవాలు ప్రాంతంలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న కమిషనర్



వికలాంగుల కాలనీలో జారిపడిన కొండచరియలను పరిశీలిస్తున్న కమిషనర్ సంపత్‌కుమార్

• జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

మధురవాడ: నగరంలో 10,620 మంది కోసం 80 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ చెప్పారు. 29 వార్డుల్లో పలు కొండవాలు ప్రాంతాలు గుర్తించినట్టు పేర్కొన్నారు. సోమవారం ఉదయం జోన్–2 పరిధిలోని 5వ వార్డు వికలాంగుల కాలనీ, స్వయంకృషినగర్‌ల్లోని కొండవాలు ప్రాంతాల్లో జారిపడిన కొండచరియలు, ప్రమాదంలో ఉన్న రక్షణ గోడలు, దెబ్బతిన్న ఇళ్లను ఆయన పరిశీలించారు. కొండవాలు ప్రాంతాల్లో ఉన్న వారు ఆందోళనకు గురికావద్దని, రక్షణ గోడలు పటిష్ట పరచడానికి జీవీఎంసీ చర్యలు చేపడుతుందని భరోసా ఇచ్చారు. స్వయంకృషినగర్ తాగునీటి సమస్య ఉందని చెప్పగా తాగునీటి సమస్య పరిష్కారంలో భాగంగా పైపులైన్‌లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ప్రసాద్‌ను ఆదేశించారు. రక్షణ గోడలు పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎస్ఈ శాంసన్‌రాజును ఆదేశించారు. కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాల్లో ప్రజలకు ధైర్యం చెప్పాలని జోనల్ కమిషనర్ శైలజావల్లిని ఆదేశించారు. 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, ఈఈ శాంతిరాజు, ఏఎంహెచ్‌వో కిషోర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

178 మందిపై ట్రాఫిక్ కేసులు

పీఎం పాలెం: జాతీయ రహదారిపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 178 మందిపై కేసులు నమోదు చేశామని పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.40,800 అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. వితౌట్ హెల్మెట్ కేసులు 128, రాంగ్ పార్కింగ్ చేసిన 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి కేసులు కూడా ఉన్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారు రూ.1,000, ఆపైన జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఆర్ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

నేవీ సహకారంతో ఏరియల్ సీడింగ్

భీమునిపట్నం: మిషన్ గ్రీన్ భీమిలి ఆధ్వర్యంలో తయారు చేసిన విత్తన బంతులను నేవీ సహకారంతో సోమవారం ఏరియల్ సీడింగ్ నిర్వహించారు. భీమిలి సమీపంలోని కీతిన్‌పేట వద్దనున్న సన్‌స్కూల్, విద్యాసాగర్ స్కూల్ విద్యార్థులు సుమారు కోటి విత్తనాలతో కూడిన 80 వేల విత్తన బంతులను తయారు చేశారు. ఇందులో వేప, రావి, మర్రి, సీతాఫలం, దానిమ్మ, జామ మొదలైన వృక్షాలకు సంబంధించిన విత్తనాలు ఉన్నాయి. ఈ విత్తనాల బంతులను బీచ్‌రోడ్డులోని ఐఎన్ఎస్ కళింగకు చెందిన నావికాదళ ఉద్యోగులు హెలికాప్టర్ ద్వారా సౌమ్యగిరి కొండవాలు ప్రాంతాల్లో వెదజల్లారు.